Andhra prabha  Dt 06/03/16.

# సత్ఫలితాలనిస్తున్న సమన్వయ కమిటీ సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ డా. యం . జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి05(కెఎన్ఎన్) : గ్రేటర్ పరిధిలో పౌర సదుపాయాల కల్పనలో చేపడుతున్న పనుల విషయంలో ఏర్పడే సమస్యల పరిష్కారానికి అంతర్గత విభాగాల సమన్వయ సమావేశం సత్ఫలితాలు ఇస్తోందని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రతినెల నిర్వహించే వివిధ శాఖల సమన్వయ సమావేశం శనివారం మహాత్మగాంధీ బస్టాండ్‌లోని ఆర్టీసీ ఆర్ఎం సమావేశ మందిరంలో జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వి.ఎస్.రెడ్డి, టీఎస్ ఆర్టీసీ ఎండీ రమణారావు, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జాయింట్ కలెక్టర్లు భారతిహోళికేరి, రజత్‌కుమార్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ రాథోడ్‌తోపాటు జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్, విద్యుత్, కంటోన్మెంట్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వెంటనే చర్యలను ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో మొత్తం 40అంశాలపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణంలో అడ్డంకిగా ఉన్న స్వల్ప సమస్యలైన భూసేకరణ, సేకరించిన స్థలాలను వెంటనే తమకు అప్పగించాలని మెట్రోరైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి జీహెచ్ఎంసీని కోరారు. అదేవిధంగా మెట్రోరైలు నిర్మాణం వల్లదెబ్బతిన్న వాటర్‌వర్క్స్ పైప్‌లైన్ మరమ్మతులకు కావాల్సిన నిధులను వెంటనే మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. జేఎన్‌యూఆర్ఎం పథకంలో భాగంగా నిర్మించిన ఇళ్లలో ఖాళీగా ఉన్న 30వేల ఇళ్లకు ఆగష్టు 30వ తేదీలోగా అందజేయడానికి లబ్దిదారులను గుర్తించాలని హైదరాబాద్ జాయింట్ కలెక్టర్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ కోరారు. అదే విధంగా అత్తాపూర్ వద్ద ప్రతిపాదిత ఫిష్‌మార్కెట్‌కు అనువైన స్థలాన్ని కూడా కేటాయించాలని కమిషనర్ కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ద్వారా రాకపోకలను నిషేదించే అంశంపై ఈనెల 8వ తేదీన కంటోన్మెంట్ మిలిటరీ అధికారులతో సమావేశం కానున్నట్లు జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు కూడా హాజరుకావాలని కోరారు. నగరంలో దాదాపు 1500కిలోమీటర్ల నాలాల్లో డిసిల్టేషన్ చేయడం జరుగుతుందని, తొలగించిన ఈ మట్టిని వేయడానికి స్థలాన్ని సూచించాలని రంగారెడ్డి జాయింట్ కలెక్టర్‌ను జీహెచ్ఎంసీ కమిషనర్ కోరారు. అయితే ఔటర్‌రింగ్‌రోడ్ వెంట ఖాళీ ఉన్నాయని, వాటిలో ఈ డిసిల్ట్ మట్టిని వేసే విషయాన్ని పరిశీలించాలని తెలిపారు. ప్రస్తుతం సీజన్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, నీటిని పొదుపుకు వాడుకోవడానికి చైతన్యపర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇమ్లిబన్ బస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న గోశాల ద్వారా కలుషిత జలాలు పూర్తిగా బస్టాండ్‌లోకి వదులుతున్నారని, ఈ విషయంలో ఎన్నిమార్లు చెప్పినా గోశాల యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆర్టీసీ ఎండీ రమణరావు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అదే విధంగా నగరంలో బస్టాండ్‌ల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని ఆర్టీసీ ఎండీ కోరారు. ఈ సందర్భంగా పలు పెండింగ్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు.